సాక్షి
విజయనగరం

ఆదివారం । 11 । ఫిబ్రవరి । 2024



సుఖాంతమైన కిడ్నాప్ కలకలం

బాబామెట్ట వద్ద ఈ నెల ఆరో తేదీన కిడ్నాప్‌కు పాల్పడిన సుపారీ గ్యాంగ్‌ను అరెస్టు చేసినట్టు విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. - 8లో



హోరా.. హోరీగా...

ఆంధ్ర-ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రంజీ మ్యాచ్ హోరా.. హోరీగా సాగుతోంది. - 8లో

బొల్లినేనిలో నూతన కోర్సులు

శ్రీకాకుళం రూరల్: రాగోలులోని జెమ్స్ ఆస్పత్రిలో అనుబంధ బొల్లినేని మెడిస్కిల్స్ నందు హెచ్‌పీసీఎల్ ఆధ్వర్యంలో నడుస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో బ్యూటీపియన్, ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ అసోసియేట్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు బొల్లినేని మెడిస్కిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్ నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 7680945357, 9121999654 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

న్యూస్‌రీల్

400 క్యూసెక్కుల నీరు విడుదల



మడ్డువలస కుడిప్రధాన కాలువలో ప్రవహిస్తున్న సాగునీరు

వంగర: మడ్డువలస గొర్లె శ్రీరాములునాయుడు కుడి ప్రధాన కాలువ ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు సరఫరాను అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 9వ తేదీ వరకు 300 క్యూసెక్కుల నీరు సరఫరా చేయగా ప్రస్తుతం మరో 100 క్యూసెక్కుల నీటిని పెంచి మొత్తం 400 క్యూసెక్కుల నీటిని అధికారులు సరఫరా చేస్తున్నారు. రేగిడి, సంతకవిటి, జి.సిగడాం మండలాల్లో సాగునీటి అవసరాలకు సరిపడా నీటిని సరఫరా చేస్తున్నట్టు ఏఈ నితిన్ తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద 64.09 మీటర్ల మేర నీరు నిల్వ ఉంది. సువర్ణముఖి, వేగావతి నదుల నుంచి 158 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్టు ఏఈ తెలిపారు.

డిప్యూటీ సీఎంను కలిసిన ఎస్టీ కమిషన్ చైర్మన్



డిప్యూటీ సీఎం రాజన్నదొరతో మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకరరావు

విజయనగరం అర్బన్: డిప్యూటీ సీఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొరను ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డీవీజీ శంకరరావు విజయనగరం జెడ్పీ గెస్ట్ హౌస్‌లో శనివారం కలిశారు. అల్లూరిసీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని సమస్యలను డిప్యూటీ సీఎంకు వివరించారు. బొర్రా పంచాయతీకి టూరిజం శాఖ నుంచి రావాల్సిన వాటా నిధులు రాకపోవడం, ప్రైవేటు సంస్థల ప్రాజెక్టుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేశారు. బొర్రా గుహలు, అరకు టూరిజం శాఖలో పనిచేస్తున్న గైడ్స్, తాత్కాలిక సిబ్బందికి వేతనాలు పెంచాల్సిన అవసరాని వివరించారు. వీటిపై రాజన్నదొర సానుకూలంగా స్పందించారు.

సీతంలో ఇంక్యుబేషన్ సెంటర్



ఒప్పంద పత్రాలతో బీఎస్ఎన్ఎల్ అధికారి సత్యప్రసాద్, సీతం డైరెక్టర్ శశిభూషణరావు

విజయనగరం అర్బన్: సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం)లో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటుకు బీఎస్ఎన్ఎల్‌తో సీతం యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి, బీఎస్ఎన్ఎల్ విశాఖ డీజీఎం డాక్టర్ మల్ల సత్యప్రసాద్ ఒప్పంద పత్రంపై సంతకం చేశారు. ఈసీఈ, సీఎస్ఈ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ట్రిపుల్‌ఈ విద్యార్థులకు ఏఐ, మిషన్ లెర్నింగ్ మరియు ఐఓటీ సాంకేతిక కోర్సులపై పరిశోధనలు చేసుకునే సౌలభ్యం లభిస్తుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు తెలిపారు. ఎల్‌టీఐ, 4జీ, 5జీ సాంకేతికలపై విద్యార్థులకు శిక్షణ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ టీడీవీఏ నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కృషితో...
తోటపల్లికి కొత్తకళ

- రూ.195.34 కోట్ల వ్యయంతో ఆధునికీకరణ పనులు
- ఎడమకాలువలో 16.843 కి.మీ, కుడికాలువలో 9.376 కి.మీ మేర కాంక్రీట్ పనులు పూర్తి
- ఆయకట్టుకు పుష్కలంగా సాగునీరు
- చంద్రబాబు పాలనలో 2014-2018 వరకు కరువు పరిస్థితి
- సాగునీటికి తప్పని తంటాలు
- ఈనాడు విషపు రాతలపై జలవనరులశాఖ అధికారుల ఆగ్రహం

ఫ్యాక్ట్ చెక్

వీరఘట్టం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏ శుభ ముహూర్తాన రాష్ట్రంలో అధికారం చేపట్టిందో అప్పటి నుంచి వ్యవసాయం పండగలా మారింది. సకాలంలో వర్షాలు కురుస్తున్నాయి. జలాశయాలు నిండుతున్నాయి. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైతులకు సాగునీటి ఆధారమైన తోటపల్లి జలాశయం ఏటా నీటితో కళకళలాడుతోంది. జలవనరుల శాఖ అధికారులు ప్రణాళికా బద్ధంగా ఆయకట్టుకు సాగునీరు సరఫరా చేస్తున్నారు. రైతులకు సాగునీటి వెతలు లేకుండా, సాగును సస్యశ్యామలం చేస్తున్నారు. వాస్తవ పరిస్థితులను విస్మరిస్తూ శనివారం 'ఈనాడు' పత్రిక అచ్చేసిన అసత్యాలపై జలవనరులశాఖ అధికారులు మండిపడుతున్నారు.

2020లో తోటపల్లి ఆధునీకీకరణ పనులకు శ్రీకారం

టీడీపీ ప్రభుత్వం 2019లో చేపట్టిన అరకొర పనులు వెంటనే ఆగిపోయాయి. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ పార్టీ సీనియర్ నాయకులు పాలవలస రాజశేఖరం, పాలకొండ, రాజాం ఎమ్మెల్యేలు విశ్వాసరాయి కళావతి, కంబాల జోగులు, ప్రస్తుత ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు తోటపల్లి కాలువల ప్రాధాన్యతను, ఇక్కడ రైతులు, పంటల పరిస్థితిని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. టీడీపీ పాలనలో జరిగిన పొరపాట్లను సవరిస్తూ తోటపల్లి కాలువలకు రూ.195.34 కోట్లు నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. అంతేకాక టీడీపీ హయాంలో జరిగిన అరకొర పనులకు కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించింది. పనుల్లో జోరు పెంచింది.





తోటపల్లి జలాశయంలో పరిధిలో లైనింగ్ పనులు పూర్తయిన ఎడమ ప్రధాన కాలువ

ఇంత వరకు జరిగిన పనులు ఇలా..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తోటపల్లి కాలువల ఆధునీకీకరణ పనులపై దృష్టి సారించింది. 37.536 కి.మీలు పొడవున్న ఎడమకాలువలో ఇంతవరకు 16.843 కి.మీ వరకు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. అలాగే, 17.616 కి.మీ పొడవున్న కుడికాలువలో 9.376 కి.మీ వరకు కాంక్రీట్ పనులు చేపట్టారు. మొత్తం 55.152 కి.మీలకు గాను ఇంత వరకు 26.919 కి.మీ (38 శాతం) పనులు చేపట్టారు. ఎడమకాలువలో అచ్చుపువలస, 6వ బ్రాంచ్, ఎం.రాజపురం, కత్తులకవిటి వద్ద వెడల్పయిన వంతెనలు నిర్మించి వాహనరాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఇలా నీటి పంపిణీకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా గత ఖరీఫ్‌లో చర్యలు చేపట్టి శివారు వరకు సాగునీరందించారు. ఇలా ఒక పక్క ఆధునికీకరణ పనులు చేపడుతూ మరోపక్క గత ఐదు ఖరీఫ్ సీజన్లలో సకాలంలో కాలువలకు సాగునీరందిస్తూ ప్రభుత్వం తోటపల్లి ఆయకట్టును సస్యశ్యామలం చేస్తుంటే, తోటపల్లి కాలువ పనులపై ఈనాడు తప్పుడు వార్తలు ప్రచురణ సమంజసం కాదని జలవనరులశాఖ అధికారులు పేర్కొన్నారు. ఈనాడులో వాస్తవ విరుద్ధమైన వార్తలు ప్రచురించడంపై రైతులు మండిపడుతున్నారు.

పుష్కలంగా సాగునీరు..



గత ఖరీఫ్ సీజన్‌లో శివారు ఆయకట్టుకు సైతం సాగునీరు పుష్కలంగా అందించాం. ఈ ఏడాది పంటల దిగుబడి బాగా వచ్చిందని రైతులు చెబుతున్నారు. కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ మిగులు పనులు ఈ నెలాఖరుకు పునః ప్రారంభిస్తాం. పెండింగ్ బిల్లులు కూడా కొద్దిరోజుల్లో విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

– దమలపాటి రవికుమార్, డీఈఈ, జలవనరులశాఖ, పాలకొండ డివిజన్

గత టీడీపీ పాలనలో అంతా కరువే...

గత టీడీపీ పాలనలో తోటపల్లి ఆయకట్టు రైతులు తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొన్నారు. 2014లో టీడీపీ అధికారం చేపట్టిన ఏడాదే అక్టోబర్ 8 నుంచి 14 వరకు హుద్‌హుద్ తుఫాన్ విలయ తాండవం చేస్తూ వరి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ తుఫాన్‌లో పంటలు నష్టపోయిన రైతులను అప్పటి పాలకులు విస్మరించారు. తమ బినామీల పేర్లు నమోదు చేసి పంటల పరిహారాన్ని స్వాహా చేశారు. 2015 నవంబర్‌లో చావ్లా తుఫాన్ ప్రభావంతో పంటలకు నష్టం కలిగింది. మరుచటి ఏడాది 2016 ఆగస్టు 18న తోటపల్లి ఎడమకాలువలో పెద్దబుడ్డిడి వద్ద ఉన్న బ్రిటిష్ కట్టడం సైఫన్‌కు భారీ గండిపడింది. దీంతో సైఫన్‌కు దిగువన ఉన్న 30 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందక పంటలు ఎండిపోయాయి. 2017 ఖరీఫ్‌లో ఫణి తుఫాన్ పంటలను నష్టపరిచింది. 2018లో అక్టోబర్ 8 నుంచి 12 వరకు సంభవించిన తిత్లీ తుఫాన్ దాటికి పంటలు సమూలంగా నేలమట్టమయ్యాయి. ఇలా 2014 నుంచి 2018 వరకు చంద్రబాబు పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా కరువు ఏర్పడడంతో పాటు తోటపల్లి పాత ఆయకట్టు రైతులు తీవ్ర కరువు పరిస్థితులను ఎదుర్కొన్నారు. తోటపల్లి పాత ఆయకట్టు కాలువల ఆధునీకీకరణకు చంద్రబాబు ప్రభుత్వం ముందుకు రాలేదు. 2019లో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తోటపల్లి కాలువలకు ఆదరాబాదరాగా నిధులు మంజూరు చేసి వీరఘట్టం మండలం అచ్చెపువలస వద్ద శంకుస్థాపన పనులు చేట్టి రైతులను మోసగించే ప్రయత్నం చేశారు.

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ నాగలక్ష్మి, జేసీ కె.కార్తీక్

విజయనగరం అర్బన్: పోలింగ్, కౌంటింగ్ విధులు మినహా ఎన్నికల్లో ఇతర విధులు నిర్వహించే అధికారులందరికీ ఈ నెలాఖరులోగా అవసరమైన శిక్షణలు పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్‌లో శనివారం సమీక్షించారు. జిల్లాల్లో ఎన్నికల నిర్వహణకు కమ్యూనికేషన్ ప్లాన్, రవాణా, ఓటరు ఫొటో గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటర్ల జాబితాలపై అభ్యంతరాల పరిష్కారం, పోలింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది నియామకం తదితర అంశాలను ఎన్నికల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో చేసిన ఏర్పాట్లపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి వివరించారు. జిల్లాలో 16 మినహా అన్ని పోలింగ్ కేంద్రాల్లో మరుగుదొడ్ల సదుపాయం కల్పించామన్నారు. జిల్లాలో ఒక పోలింగ్ కేంద్రానికి కేవలం ద్విచక్రవాహనం ద్వారా మాత్రమే చేరుకునేందుకు అవకాశం ఉందని, అక్కడ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పరిశీలిస్తున్నట్టు చెప్పారు. ఐదు పోలింగ్ కేంద్రాలకు మొబైల్ కనెక్టివిటీ లేదని, ఆయా ప్రదేశాలకు కమ్యూనికేషన్ ఏర్పాట్లపై టెలికాం అధికారులతో చర్చిస్తున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ కె.కార్తీక్ డీఆర్‌ఓ ఎస్.డి.అనిత, ఆర్‌డీఓలు సాయిశ్రీ, ఎం.వి.సూర్యకళ, ఎస్‌డీసీలు మురళీకృష్ణ, సుధారాణి, ప్రమీలారాణి, సీపీఓ బాలాజీ, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీఎస్‌ఓ మధుసూదనరావు, జిల్లా ఆడిట్ అధికారి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

5.03 లక్షల ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

- డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ అప్పలరాజు

విజయనగరం ఫోర్ట్: జిల్లాలో 5.03 లక్షల మంది లబ్ధిదారులకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు అందజేసినట్టు జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఉప్పు అప్పలరాజు పేర్కొన్నారు. ఇంకా 30 వేలు వరకు ఆరోగ్యశ్రీ కార్డులు రావాల్సి ఉందని చెప్పారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు రాని వారు పాత ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సేవలు పొందవచ్చని చెప్పారు. ఆరోగ్యశ్రీ వైద్యం ఖర్చును ప్రభుత్వం రూ.5లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిందన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర
- పేదలకు పట్టాల పంపిణీ

మెంటాడ: పేదప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మన ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. జక్కువ గ్రామంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు అధ్యక్షతన 104.6 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలను 104 మంది రైతులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి పాలన అందజేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దేశంలోనే కొత్త ఒరవడి సృష్టించారన్నారు. 18 గ్రామాలకు చెందిన 104 మంది రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ చర్యలతో పేదకుటుంబాల పిల్లల్లో విద్యావెలుగులు ప్రకాశిస్తున్నాయన్నారు. ఇప్పుడు అందుతున్న సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ మనం జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. ఆంధ్రా ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 20కోట్లు, గుర్ల ప్రాజెక్టుకు రూ.14కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశామన్నారు. పాచిపెంటలో రూ.15కోట్లు, మక్కువలో రూ.12 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్టు వెల్లడించారు. కార్యక్రమంలో జక్కువ సర్పంచ్ లచ్చిరెడ్డి సత్యవతి, జక్కువ ఎంపీటీసీ కర్రి సంధ్య, జక్కువ పీఏసీఎస్ అధ్యక్షుడు రెడ్డి అప్పారావు, మండల వ్యవసాయ కమిటీ అధ్యక్షుడు లచ్చిరెడ్డి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాయపిల్లి రామారావు, జేసీఎస్ కన్వీనర్ త్రినాథ్, లెంక రత్నాకరనాయుడు, పార్టీ సీనియర్ నాయకులు మయూరి అప్పలనాయుడు, రాజప్పలనాయుడు, బాయి అప్పారావు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో ప్రజాధనాన్ని దోచుకున్నారు

- మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు
- ఓట్లు కోసం వస్తే ప్రజలే నిలదీయాలి
- పేదల ఆత్మ గౌరవాన్ని పెంచింది ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి
- దేశంలో ఎక్కడా లేని సచివాలయ వ్యవస్థ
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



మాట్లాడుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

చీపురుపల్లి: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని దోచుకుతినడం తప్ప... ప్రజల సంక్షేమం కోసం కనీసం ఆలోచన చేయలేదని, ఎన్నికలు వచ్చేసరికి ఆ పార్టీ నాయకులు మళ్లీ ప్రజలను దోపిడీ చేసేందుకు ఓట్లు అడగేందుకు వస్తుండడం సిగ్గుచేటని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో శనివారం నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 14 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన టీడీపీ పాలకులు ప్రజలకు ఒక్క మంచిపనైనా చేశారా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల పేరుతో ప్రజలను లూటీచేశారన్నారు. ఓట్లు అడిగేందుకు గ్రామాల్లోకి వచ్చే టీడీపీ నేతలను జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలు ఎందుకు మీ ప్రభుత్వంలో ఇవ్వలేదని నిలదీయాలన్నారు. ఎల్లోమీడియా ప్రజలను తప్పుదారిపట్టించేలా వార్తలు వడ్డిస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఒక్కో సచివాలయం పరిధిలోని ప్రజల ఖాతాలకు వివిధ సంక్షేమ పథకాల కింద సుమారు రూ.15 కోట్ల వరకు జమ చేసిందన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారని, ఒక్కో సచివాలయంలో ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు ఇలా కనీసం 30 మంది వరకు ప్రజలకు సేవ చేసేందుకు నియమించారన్నారు. నిరంతరం ప్రజలకు సేవ చేసుకునేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

- ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ హయాంలో చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధిచెందిందని చెప్పారు. రావివలస పంచాయతీకు కనీసం అంబులెన్స్ వచ్చేందుకు రహదారి సౌకర్యం ఉండేది కాదని, నేడు ప్రతి గ్రామానికి తారురోడ్డు సౌకర్యం కలిగిందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. ఐదేళ్ల కాలంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎంపీపీ ఇప్పిలి వెంకటనర్సమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, పీఏసీఎస్ అధ్యక్షుడు పనస అప్పారావు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దనరావు, ఎంపీటీసీ కొమ్ము పద్మజ, సర్పంచ్ పనస మణికంఠ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, కొమ్ము చిరంజీవి, పనస వెంకట్, పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీను, బెల్లాన త్రినాథరావు, ఆర్డీఓ శాంతి, ఎంపీడీఓ శ్వేత, తహసీల్దార్ ప్రసాద్, ఈఓపీఆర్‌డీ అన్నపూర్ణదేవి, తదితరులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖలో పదోన్నతులు, బదిలీలు

మహారాణిపేట(విశాఖ దక్షిణ): సుదీర్ఘకాలం తర్వాత దేవదాయ శాఖలో ఈవోలకు పదోన్నతులు, బదిలీలు జరిగాయి. సహాయ కమిషనర్లకు ఉప కమిషనర్లగాను, ఎగ్జిక్యూట్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్‌లకు సహాయ కమిషనర్లగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు దేవదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. రావతీర్థం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఈవో) బి.హెచ్.ఎస్.ఎన్.కిషోర్ కుమార్‌కు డిప్యూటీ కమిషనర్(డీసీ)గా పదోన్నతి కల్పిస్తూ తూర్పుగోదావరి జిల్లా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈవోగా నియమించారు. కోనసీమ జిల్లాలో ఏసీగా పనిచేస్తున్న కె.ఎన్.డి.వి.ప్రసాద్‌కు డీసీగా పదోన్నతి కల్పిస్తూ విజయనగరంలోని మాన్సాస్ ట్రస్ట్ ఈఓగా నియమించారు. ఇక్కడ ఈవోగా పనిచేస్తున్న డీవీవీ ప్రసాద్‌కు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంది. సింహాచలం దేవస్థానం ఏఈఓగా పనిచేసి ప్రస్తుతం అన్నవరంలో ఏఈఓగా పని చేస్తున్న వై.శ్రీనివాసరావుకు సహాయ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ రామతీర్థం దేవస్థానం ఈవోగా నియమించారు.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సుఖాంతమైన కిడ్నాప్ కలకలం

- బాబామెట్టలో కిడ్నాప్‌కు పాల్పడిన సుపారీ గ్యాంగ్ అరెస్ట్
- ముగ్గురు వ్యక్తులు, ఒక మహిళ, ఇద్దరు జువైనల్స్ అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ గోవిందరావు


వివరాలు వెల్లడిస్తున్న విజయనగరం డీఎస్పీ గోవిందరావు (వెనుక ముసుగులో నిందితులు)

విజయనగరం క్రైమ్: బాబామెట్టలో ఈ నెల ఆరో తేదీన కిడ్నాప్‌కు పాల్పడిన సుపారీ గ్యాంగ్‌ను అరెస్టు చేసినట్టు విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు తెలిపారు. వారి నుంచి కిడ్నాప్‌కు వినియోగించిన ఒక మోటారు సైకిల్, ఒక కారు, తులంన్నర బంగారు వస్తువులు, ఫిర్యాదుదారుడిని బెదిరించి, బలవంతంగా సంతకాలు చేయించిన ఖాళీ ప్రాంసరీ నోట్లు, ఖాళీ తెల్లకాగితాలు, ఆధార్ కార్డులు స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం టూటౌన్ పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. పట్టణంలోని బొండెలగూడెంకు చెందిన జోగ శివకిశోర్, జమ్ము నారాయణపురానికి చెందిన కటకోటి సతీష్‌కు మార్ షాపును అద్దెకు తీసుకున్నాడు. మంచినీటి సరఫరా చేసే వ్యాపారం నిర్వహించాడు. ఈ క్రమంలో ఇరువురి మధ్య స్నేహం ఏర్పడింది. దీంతో బాధితుడు జోగ శివకిశోర్ నుంచి రూ.7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. సకాలంలో అప్పును చెల్లించకపోవడంతో కిశోర్ కోర్టులో సతీష్‌పై కేసు వేశాడు. ఆర్థిక విషయాలపై ఇరువురి మధ్య గొడవలు జరగడంతో కిశోర్ తన వ్యాపారాన్ని బాబామెట్టకు మార్చేశాడు. దీంతో ఆగ్రహించిన సతీష్ కిశోర్‌ను కిడ్నాప్ చేసేందుకు అతని స్నేహితుడైన భీమిలికి చెందిన చుక్కా నూతన్ సాయికుమార్‌ను ఆశ్రయించాడు. అతనికి ఈ తరహా దందాలకు పాల్పడే భీమిలికి చెందిన బంగారి గణేష్ పరిచయం చేశాడు. వారి గ్యాంగ్‌తో కిడ్నాప్ చేసేందుకు రూ.7 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నాడన్నారు. సతీష్ ఫోన్‌పే ద్వారా సాయికుమార్‌కు దఫదఫాలుగా రూ.15వేలు, గణేష్‌కు రూ.15వేలు అడ్వాన్స్‌గా పంపినట్టు విచారణలో వెల్లడైందన్నారు. నిందితులు ఫిర్యాదుదారుడైన శివకిశోర్‌ను కిడ్నాప్ చేసేందుకు ఒక పథకాన్ని రూపొందించి, పథకం ప్రకారం ఫిబ్రవరి 6న బాబామెట్టకు గ్యాంగ్ సభ్యులు చేరుకున్నారు. ఫిర్యాదుదారుడు వాటర్ సరఫరా చేసేందుకు మారుతీ ఒమ్ని వ్యాన్‌లో బయలుదేరుతుండగా భీమిలికి చెందిన సురగల వరలక్ష్మి, ఇద్దరు జువైనల్స్ ఏపీ 35 ఏహెచ్ 2302 నంబరు గల మోటారు సైకిల్‌పై వచ్చి, మారుతీ ఒమ్నీ వ్యాన్‌కు అడ్డంగా పడిపోయినట్టు నటించారు. నిందితులు ఏపీ 39 బిజి 2542 షిఫ్ట్ డిజైర్ కారులో వచ్చి, శివకిశోర్‌ను బలవంతంగా కారులో ఎక్కించుకుని, పూసపాటిరేగ మైలాన్ కంపెనీ వైపు తీసుకువెళ్లి, అక్కడ కత్తితో బెదిరించి, 15 ఖాళీ ప్రాంసరీ నోట్ల మీద, తెల్లకాగితాల మీద, ఆధార్‌కార్డు జెరాక్స్‌లపైన సంతకాలు చేయించుకున్నారు. విచక్షణ రహితంగా చేతులతో ముఖం మీద కొట్టారు. ఆయన వద్ద ఉన్న రూ.1500 నగదు, తులంన్నర బరువు గల ఒక చైన్, రెండు ఉంగరాలను కూడా బలవంతంగా తీసుకుని, ఫిర్యాదును అక్కడే విడిచిపెట్టి వెళ్లిపోయారని డీఎస్పీ వివరించారు. బంగారి గణేష్ గతంలో ఆనందపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఒక హత్యకేసులో నిందితుడిగా ఉన్నాడు. అతనిపై రౌడీషీట్ ఉంది. నిందితులందరూ ఒక ముఠాగా ఏర్పడి, ఈ కిడ్నాప్‌కు ప్రయత్నించారని తెలిపారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్, రూ.1500 నగదు, అరతులం బరువు గల రెండు బంగారు ఉంగరాలు, తులం బరువు గల ఒక బంగారు చైన్, ఏపీ 35 ఏహెచ్ 2302 మోటారు సైకిల్, ఏపీ 39 బి.జి. 2542 షిఫ్ట్ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. బంగారు వస్తువులను భీమిలి ముత్తూట్ ఫైనాన్స్‌లో కుదువపెట్టి, కారును ఒక్క రోజుకు అద్దెకు తీసుకున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారని డీఎస్పీ వివరించారు. కేసును తీవ్రంగా పరిగణించిన ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో టూటౌన్ సీఐ కోరాడ రామారావు ఆధ్వర్యంలో ఎస్‌ఐలు దుర్గాప్రసాద్, రాజేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, కిడ్నాప్ కేసు మిస్టరీని ఛేదించారు. ఇందులో క్రియాశీలకంగా పనిచేసిన అధికారులను ఎస్పీ అభినందించారని డీఎస్పీ తెలిపారు.

బావిలో పడి వృద్ధుడి మృతి

బాడంగి: స్నానానికి బావి దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయి దామోదర పాత్రుని రామారావు(65) శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు...మండలంలోని పూడివలసలో గతంలో నివాసం ఉండే రామారావు ప్రస్తుతం విశాఖలోని మల్కాపురంలో కుమార్తె వద్ద ఉంటున్నాడు. మండలంలోని ముగడ కాలనీలో అన్న కుమారుడు ఉండడంతో గురువారం సాయంత్రం ఇక్కడకు వచ్చి సాయంత్రం తిరిగి పూడివలస వెళ్లిపోతానని బయలుదేరారు. సామాజిక పింఛన్ కోసం గ్రామానికి వచ్చి కొద్ది రోజులు పాటు ఇక్కడే ఉంటున్న రామారావు బావిలో ఎప్పుడు పడిపోయాడో తెలియలేదు. బావిలో రామారావు మృతదేహాన్ని శనివారం గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. ప్రమాదవశాత్తు పడిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. భార్య కళావతి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ ఆర్.జయంతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక సీహెచ్‌సీకి తరలించినట్టు పోలీసులు తెలిపారు.


మృతుడు రామారావు(ఫైల్)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్. ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782. మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది 28.02.2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు దిగువున వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 28.02.2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెస్సర్స్ సుప్త మహాలక్ష్మి స్టీల్స్, విశాఖపట్నం తరపున మేనేజింగ్ పార్టనర్: శ్రీ పాలుకూరి దినేష్ కుమార్, షాపు నెం. 11, పెద్దబజార్ మార్కెట్, విజయనగరం. 2) శ్రీ పాలుకూరి దినేష్ కుమార్, తండ్రి: శ్రీ సూర్యనారాయణ, డి.నెం.4-4-11/ఎ, 3వ స్ట్రీట్, కొత్త అగ్రహారం, విజయనగరం, విజయనగరం జిల్లా. 3) శ్రీ పాలుకూరి కన్యా కుమారి, భర్త: పి.సూర్యనారాయణ, డి.నెం.4-4-11/ఎ, 3వ స్ట్రీట్, కొత్త అగ్రహారం, విజయనగరం, విజయనగరం జిల్లా మరియు సహ-అభ్యర్థులు/హామీదారులు: 1) శ్రీ పాలుకూరి సూర్యనారాయణ, తండ్రి: లేటు పి. జగన్నాథం, డి.నెం.4-4-11/ఎ, 3వ స్ట్రీట్, కొత్త అగ్రహారం, విజయనగరం, 2) శ్రీ పందిరి వెంకటరెడ్డి, తండ్రి: లేటు బాబురావు, డి.నెం.14-7-10, కొత్తపేట సౌత్ వార్డు, శివాలయం వీధి దగ్గర, విజయనగరం జిల్లా.
బకాయి మొత్తం: తేది. 30.09.2023 నాటికి రూ. 3,77,67,605.52/- (అక్షరాల మూడు కోట్ల డెబ్బై ఏడు లక్షల అరవై ఏడు వేల ఆరు వందల ఐదు రూపాయలు మరియు యాభై రెండు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం-1: (సేల్‌డీడ్ నెం. 1473/2009 తేదీ. 29.04.2009 ప్రకారం పందిరి వెంకట రెడ్డి పేరునగల ఆస్తి) విజయనగరం జిల్లా, కొత్తపేట సౌత్ రోడ్డు, శివాలయం వీధి దగ్గర, 14-7-10 నందు పందిరి వెంకట రెడ్డి పేరునగల 66 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని బిల్డింగ్ ఆస్తి. హద్దులు: తూర్పు: బరబటు హైదిరాజు బ్యాక్‌యార్డు గోడ, పడమర: శివాలయం వీధి మున్సిపల్ వీధి మరియు డ్రైనేజ్, ఉత్తరం: వరదా ఆదినారాయణ ఆస్తి, దక్షిణం: ఈ ఆస్తికి మరియు తాడి కృష్ణారావు ఆస్తి మధ్య గోడ.
రిజర్వు ధర: రూ. 33,50,000/- (ముప్పై మూడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 3,35,000/- (మూడు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 40,000/- (నలభై వేల రూపాయలు మాత్రమే)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8919518082

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1) మెస్సర్స్ హారిక ఇంజనీర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్, ఫ్లాట్ నెం.103, ఫస్ట్ ఫ్లోర్, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పియమ్ పాలెం, విశాఖపట్నం-530041. 2) శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్, తండ్రి: వెంకట సూరరాజు, ఫ్లాట్ నెం.103, ఫస్ట్ ఫ్లోర్, సాయి సుబుధి అపార్ట్‌మెంట్స్, బక్కన్నపాలెం, పియమ్ పాలెం, విశాఖపట్నం-530041. 3) శ్రీ యల్లా సుబ్బారావు, తండ్రి: రాధాకృష్ణ (హామీదారు), ఫ్లాట్ నెం.F8, సాయి ప్రియ గార్డెన్స్, క్రాంతి క్లినిక్, చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం-530048.
బకాయి మొత్తం: తేది. 31.12.2023 నాటికి బకాయి రూ. 1,16,45,527.41/- (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు నలభై ఒక్క పైసలు)+ తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలు.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
1. విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం & మున్సిపాలిటీ, జరజాపుపేట గ్రామము, సర్వే నెం. 85/21P, 96/1P, 94/28, 94/12P, 96/2P, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్‌కి చెందిన ప్లాట్ నెంబర్లు: 374, 375, 498, 420, 462, 598, 599, 601, 597, 600 కలిగిన 1086.77 చ॥గ॥ విస్తీర్ణము గల 10 ప్లాట్స్.

వ. నెం.	ప్లాట్ నెం. & విస్తీర్ణం	తూర్పు	దక్షిణం	పడమర	ఉత్తరం
1	ప్లాట్ నెం.374 లోని 111 చ॥గ॥	ప్లాట్ నెం.375	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.373	ప్లాట్ నెం.363
2	ప్లాట్ నెం.375 లోని 116 చ॥గ॥	ఖాళీ స్థలము	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.374	ప్లాట్ నెం.362
3	ప్లాట్ నెం.498 లోని 102 చ॥గ॥	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.497	ప్లాట్ నెం.463
4	ప్లాట్ నెం.420 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.421	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.419	ప్లాట్ నెం.401
5	ప్లాట్ నెం.462 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.463	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.461	ప్లాట్ నెం.447
6	ప్లాట్ నెం.598 లోని 140 చ॥గ॥	ప్లాట్ నెం.597	ప్లాట్ నెం.599 & 600	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు
7	ప్లాట్ నెం.599 లోని 62.22 చ॥గ॥	ప్లాట్ నెం.600	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.598
8	ప్లాట్ నెం.601 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.602	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.600	ప్లాట్ నెం.597
9	ప్లాట్ నెం.597 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.596	ప్లాట్ నెం.601	ప్లాట్ నెం.598	లేఅవుట్ రోడ్డు
10	ప్లాట్ నెం.600 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.601	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.599	ప్లాట్ నెం.598

రిజర్వు ధర: రూ. 27,71,000/- (ఇరవై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 2,77,100/- (రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఒక వంద రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల: రూ. 30,000/- (ముప్పై వేల రూపాయలు మాత్రమే)

2. విజయనగరం జిల్లా, నెల్లిమర్ల ఎస్.ఆర్.ఓ., మండలం & మున్సిపాలిటీ, జరజాపుపేట గ్రామము, సర్వే నెం. 96/14P, 96/6P, 96/18P, 96/19P, 96/20P, 96/21P, 96/22P, తాజ్‌బాబా నగర్ లేఅవుట్ నందు శ్రీ కల్లేపల్లి సూర్యప్రకాష్‌కి చెందిన ప్లాట్ నెంబర్లు: 465, 510, 563, 564, 565, 566, 581 కలిగిన 838.98 చ॥గ॥ విస్తీర్ణము గల 7 ప్లాట్స్.

వ. నెం.	ప్లాట్ నెం. & విస్తీర్ణం	తూర్పు	దక్షిణం	పడమర	ఉత్తరం
11	ప్లాట్ నెం.465 లోని 101.44 చ॥గ॥	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.482	ప్లాట్ నెం.466	లేఅవుట్ రోడ్డు
12	ప్లాట్ నెం.510 లోని 153.33 చ॥గ॥	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.509	ప్లాట్ నెం.499
13	ప్లాట్ నెం.563 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.562	ప్లాట్ నెం.566	ప్లాట్ నెం.564	లేఅవుట్ రోడ్డు
14	ప్లాట్ నెం.564 లోని 66.66 చ॥గ॥	ప్లాట్ నెం.563	ప్లాట్ నెం.565	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు
15	ప్లాట్ నెం.565 లోని 102.22 చ॥గ॥	ప్లాట్ నెం.566	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.564
16	ప్లాట్ నెం.566 లోని 111.11 చ॥గ॥	ప్లాట్ నెం.567	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.565	ప్లాట్ నెం.563
17	ప్లాట్ నెం.581 లోని 193.11 చ॥గ॥	ప్లాట్ నెం.582	లేఅవుట్ రోడ్డు	లేఅవుట్ రోడ్డు	ప్లాట్ నెం.580

రిజర్వు ధర: రూ. 21,40,000/- (ఇరవై ఒక్క లక్షల నలభై వేల రూపాయలు) ధరావత్తు సొమ్ము: రూ. 2,14,000/- (రెండు లక్షల పద్నాలుగు వేల రూపాయలు), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 22,000/- (ఇరవై రెండు వేల రూపాయలు)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8950590660

3 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): M/s శ్రీ అయ్యప్ప ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీ ద్వారంపూడి సాయిష్ రెడ్డి, కుబేర్ తయారీ, ఎస్.నెం 90/1,93/1, రాంపురం, పెందుర్తి, విశాఖపట్నం. 2. శ్రీమతి లక్ష్మీబాయి ద్వారంపూడి, భర్త: లేటు సత్యనారాయణ రెడ్డి, ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ సాయి అపార్ట్‌మెంట్, వాయుపుత్ర లే-అవుట్, బక్కన్నపాలెం, మధురవాడ, విశాఖపట్నం. బకాయి మొత్తం: తేది.30.09.2023 నాటికి బకాయి రూ. 1,60,22,833.32/- (అక్షరాల ఒక కోటి అరవై లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మరియు ముప్పై రెండు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ ఆస్తుల వివరములు: ఐటెం-1

ఆస్తి నెం-1: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 533. హద్దులు: తూర్పు: సెక్యూర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీ బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ నెం.534, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.542
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-2: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 534. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.533, పడమర: ప్లాట్ నెం.535, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.541
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-3: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 535. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.534, పడమర: ప్లాట్ నెం.536, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.540.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-4: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 536. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.535, పడమర: ప్లాట్ నెం.537, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 539.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-5: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 538. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.539, పడమర: లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 537, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-6: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 539. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.540, పడమర: ప్లాట్ నెం.538, ఉత్తరం: ప్లాట్ నెం.536, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-7: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 540. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.541, పడమర: ప్లాట్ నెం.539, ఉత్తరం: ప్లాట్ నెం.535, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-8: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 541. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.542, పడమర: ప్లాట్ నెం.540, ఉత్తరం: ప్లాట్ నెం. 534, దక్షిణం: లే-అవుట్ రోడ్డు
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-9: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 546. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.545, పడమర: ప్లాట్ నెం.547, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 553.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-10: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 547. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 546, పడమర: ప్లాట్ నెం.548, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 552.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-11: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 548. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.547, పడమర: ప్లాట్ నెం.549, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 551.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

(పైన వివరించిన ఆస్తి నెం. 1 నుండి 11 వరకు గల ఆస్తులు సేల్‌డీడ్ నెం. 2244/2017 తేది 08.09.2017 ప్రకారం కలదు)

ఐటెం-2: ఆస్తి నెం-12: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 543. హద్దులు: తూర్పు: సెక్యూర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీ బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ నెం.544, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 556.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-13: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 544. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.543, పడమర: ప్లాట్ నెం.545, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 555.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-14: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 545. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 544, పడమర: ప్లాట్ నెం.546, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.554.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-15: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 553. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 554, పడమర: ప్లాట్ నెం.552, ఉత్తరం: ప్లాట్ నెం.546, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-16: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 554. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 555, పడమర: ప్లాట్ నెం.553, ఉత్తరం: ప్లాట్ నెం.545, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-17: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 555. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 556, పడమర: ప్లాట్ నెం.554, ఉత్తరం: ప్లాట్ నెం.544, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-18: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 559. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.558, పడమర: ప్లాట్ నెం.560, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 570.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-19: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 560. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 559, పడమర: ప్లాట్ నెం.561, ఉత్తరం: లే-అవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 569.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-20: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 571. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 572, పడమర: ప్లాట్ నెం.570, ఉత్తరం: ప్లాట్ నెం.558, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

ఆస్తి నెం-21: విజయనగరం జిల్లా, నెల్లిమర్ల, జరజాపుపేట గ్రామము, తాజ్‌బాబా నగర్, సమీప డి.నెం. 114-15/A, సర్వే నెం. 94/33P,94/34P,94/36P, 94/37P & 94/38P నందు 111.11 చ॥గ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం. 572. హద్దులు: తూర్పు: సెక్యూర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సర్వీసెస్ కంపెనీ బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ నెం.571, ఉత్తరం: ప్లాట్ నెం. 557, దక్షిణం: లే-అవుట్ రోడ్డు.
రిజర్వు ధర: రూ. 2,55,000/- (రెండు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే), ధరావత్తు సొమ్ము: రూ. 25,500/- (ఇరవై ఐదు వేల ఐదు వందల రూపాయలు మాత్రమే), బిడ్ పెంపుదల మొత్తం: రూ. 3000/- (మూడు వేల రూపాయలు మాత్రమే)

(పైన వివరించిన ఆస్తి నెం. 12 నుండి 21 వరకు గల ఆస్తులు సేల్‌డీడ్ నెం. 2245/2017 తేది 08.09.2017 ప్రకారం కలదు)
బ్రాంచ్ అధికారిని సంప్రదించుటకు ఫోన్ నెంబర్: 8919518082

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. 1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి. 3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన. పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిశీలించబడును.

తేది : 11-02-2024, స్థలం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోరా.. హోరీగా...

ఆంధ్ర - ఉత్తరప్రదేశ్ జట్ల రంజీ మ్యాచ్

- 198 పరుగులకే ఆలౌటైన ఉత్తరప్రదేశ్ జట్టు
- 5 వికెట్లు దక్కించుకున్న ఆంధ్రా ఆల్ రౌండర్ శశికాంత్


94 పరుగులు చేసిన ఆంధ్రా కెప్టెన్ రిక్కీబుయ్


బౌలింగ్‌లో 5 వికెట్లు తీసిన శశికాంత్

విజయనగరం: ఆంధ్ర - ఉత్తరప్రదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రంజీ మ్యాచ్ హోరా.. హోరీగా సాగుతోంది. డెంకాడ మండలం చింతలవలసలో గల డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో 236 పరుగులకు నాలుగు వికెట్ల నష్టంతో రెండవ రోజు శనివారం మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్రా జట్టు మొత్తం 95.1 ఓవర్లలో 261 పరుగులు ఆలౌటైంది. జట్టు బ్యాటింగ్‌లో కెప్టెన్ రిక్కీ బుయ్ 94 పరుగులు, కెవి.శశికాంత్ 72 పరుగులు, కరణ్ షిండే 45 పరుగులతో రాణించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఉత్తరప్రదేశ్ క్రీడాకారులు 51.5 ఓవర్లలో 198 పరుగులకు మైదానం నుంచి వెనుదిరిగారు. ఆంధ్రా బౌలర్ కెవి.శశికాంత్ అటు బ్యాట్‌తో పాటు ఇటు బంతితో రాణించాడు. మొత్తం 15 ఓవర్లు వేసి 5 వికెట్లు చేజిక్కించుకుని ఉత్తరప్రదేశ్ జట్టును కుప్పకూల్చాడు. బ్యాటింగ్‌లో ఉత్తరప్రదేశ్ క్రీడాకారుడు ఆర్యన్ జూయల్ 60 పరుగులు మినహా మిగిలిన క్రీడాకారులు ఎక్కువ సమయం మైదానంలో నిలవలేకపోయారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ బ్యాటింగ్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు రెండవ రోజు ఆట ముగిసే సమయానికి 4.3 ఓవర్లలో వికెట్ నష్టపోయి 19 పరుగులు జోడించారు.

పొలంలో వ్యక్తి మృతి


మృతుడు వీర్రాజు

వీరఘట్టం: స్థానిక బీసీ కాలనీలో కుమ్మరి వీధికి చెందిన పెనుగుర్తి వీర్రాజు(41) శనివారం సాయంత్రం పొలంలో పంటను పశువులు తినేస్తున్నాయని, వాటిని తోలబోతూ గట్టును తన్నేసి పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. బీసీ కాలనీకి సమీపంలో ఇటుక బట్టీలో ఇటుకలు తయారు చేస్తుండగా పక్కనే ఉన్న మొక్కజొన్న పొలంలో పశువులు పంటను తినేస్తున్నాయని వాటిని తోలేందుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు మట్టిగట్టు తన్నేసి పడిపోయాడు. సమీపంలో ఉన్న వారు అతన్ని వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారి, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీర్రాజు మృతితో కుమ్మరివీధిలో విషాదం నెలకొంది.

గాయపడిన వ్యక్తి మృతి


కలమట రతాలు (ఫైల్)

వంగర: మండల పరిధి రుషింగి-రాజులగుమ్మడ గ్రామాల మధ్య ఈ నెల 5వ తేదీన జరిగిన ఆర్టీసీ బస్సు-ఆటో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన కలమట రతాలు(62) శనివారం వేకువజామున మృతి చెందాడు. అప్పట్లో జరిగిన ఘటనలో 13 మంది వరకు గాయపడిన విషయం తెలిసిందే. రతాలు పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం రాగోలు ఆస్పత్రికి తరలించి చికిత్సను అందించారు. పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మి, కుమారుడు రాజశేఖర్, కుమార్తె ప్రేమలత ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

130 మద్యం బాటిల్స్ సీజ్


సంతకవిటి: స్వాధీనం చేసుకున్న మద్యం నిల్వలతో పోలీసులు

సంతకవిటి: మండల పరిధి మండవకురిటి గ్రామంలో ఓ వ్యాపారి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 130 మద్యం బాటిల్స్‌ను సీజ్ చేసినట్టు ఏఎస్‌ఐ ఎం.వాసుదేవరావు తెలిపారు. శుక్రవారం రాత్రి గ్రామంలో జరిపిన దాడుల్లో అక్రమ నిల్వలు కలిగినట్టు గుర్తించామని, వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచినట్టు ఏఎస్‌ఐ తెలిపారు.

చికెన్ బ్రాయిలర్
లైవ్ ₹137 | డ్రెస్‌డ్ ₹244 | స్కిన్ లెస్ ₹254